క్లుప్తంగా

ఉత్తమ కార్మికులకు సన్మానం



ఉత్తమ కార్మికులతో జీఎం లలిత్‌కుమార్

గోదావరిఖని: ఉత్తమ కార్మికులుగా ఎంపికైన వారిని శుక్రవారం జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో సన్మానించారు. కుటుంబ సభ్యులతో సహా వేదికపై సన్మానించి జ్ఞాపికలు బహూకరించారు. ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఆర్జీ–2 ఏరియాలో జరిగిన వేడుకల్లో ఉత్తమ కార్మికులను ఆర్జీ–2 బండి వెంకటయ్య సన్మానించారు.

లక్ష్యాల సాధనతోనే సంస్థ అభివృద్ధి

గోదావరిఖని: వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనతోనే సంస్థ అభివృద్ధి దిశగా పయనిస్తోందని ఆర్జీ–2 జీఎం బండి వెంకటయ్య అన్నారు. ఏరియాలోని కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన పంద్రాగస్టు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండా ఎగురవేశారు. రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. డీజీఎం పర్సనల్ అరవిందరావు, అధికారులు పెద్ది నర్సింహులు, ఉదయ్‌హరిజన్, ఎస్.సంతోష్‌కుమార్, సుజన్‌మెహ్రా, రాంరెడ్డి, ధనుంజయ, మురళీకృష్ణ పాల్గొన్నారు.

వాటర్ ఫౌంటెయిన్ ప్రారంభం

రామగిరి: ఆర్జీ–3 జీఎం కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ఫౌంటెయిన్‌ను శుక్రవారం రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ప్రారంభించారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి జి.శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు అలివేణి, ఏరియా ఇంజనీర్లు వై.వి.శేఖర్‌బాబు, కె.యాదయ్య, ఎస్‌వోటూ జీఎంలు ఎం.రామ్మోహన్, బండి సత్యనారాయణ, సివిల్ డీజీఎం రాజేంద్రకుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

రామగుండం: పట్టణ పరిధిలోని 28వ డివిజన్ విలేజీ రామగుండంలో సింగరేణి సీఎస్ఆర్ నిధులు రూ.5లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఈదునూరి హరిప్రసాద్ పనులు ప్రారంభించారు.

ముంపు ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి

రామగుండం: ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో కుంటలు, చెరువులు, మత్తళ్లు వరద నీటితో జలకలను సంతరించుకున్నాయని, ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అంతర్గాం తహసీల్దార్ రవీందర్‌పటేల్ అన్నారు. శుక్రవారం ఆయన అంతర్గాం మండల పరిధిలోని పెద్దంపేట పెద్దచెరువు మత్తడిని పరిశీలించారు. స్థానికంగా నివాసముంటున్న బుడగజంగాల కుటుంబాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

కన్నాలలో మంత్రి వివేక్ పర్యటన

పాలకుర్తి: మండలంలోని కన్నాలలో శుక్రవారం రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ పర్యటించారు. దివంగత నేత కాకా కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన కన్నాల సింగిల్‌విండో డైరెక్టర్ తొగరి తిరుపతి జన్మదినం సందర్భంగా మంత్రి కన్నాలలోని తిరుపతి ఇంటికి వచ్చి స్వయంగా కేక్ కట్ చేయించారు. స్థానికంగా నెలకొన్న రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. నాయకులు తువ్వ సతీశ్, అరుకాల సతీశ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఆలయ ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ

పాలకుర్తి: బసంత్‌నగర్ సమీపంలోని కుర్మపల్లి గ్రామ శ్రీఅభయాంజనేయస్వామి ఆలయ ప్రహరీ నిర్మాణానికి శుక్రవారం బీజేపీ నాయకుడు నల్ల మనోహర్‌రెడ్డి భూమిపూజ నిర్వహించారు. గ్రామానికి చెందిన బొంకూరి నవీన్ బాబు తన సొంత ఖర్చులతో ప్రహరీ నిర్మాణానికి ముందుకు వచ్చారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ జడల అంజయ్య, నాయకులు గొర్రె రాయలింగు, గుర్రాల లక్ష్మణ్, బీటి అశోక్, జడల శ్రీనివాస్, మామిడిపల్లి శ్రీనివాస్, బీటి శేఖర్, మేరుగు సాగర్ పాల్గొన్నారు.

గంజాయి మొక్కలు స్వాధీనం

జ్యోతినగర్: ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్ పరిధి మేడిపల్లిలో గంజాయి మొక్కలు పెంచుతున్న వ్యక్తితో పాటు ఐదు గంజాయి మొక్కలను ఎన్టీపీసీ ఎస్సై టి.ఉదయ్‌కిరణ్ సిబ్బందితో కలిసి స్వాధీనం చేసుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. రామగుండం కార్పొరేషన్ మూడో డివిజన్ మేడిపల్లికి చెందిన నీలం కార్తీక్ తన ఇంట్లో గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు సమాచారం వచ్చింది. దీంతో ఎస్సై ఉదయ్‌కిరణ్, వ్యవసాయాధికారి కె.ప్రకాశ్‌తో పాటు సంబంధిత అధికారులు కార్తీక్ ఇంట్లో తనిఖీ చేయగా గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు గుర్తించారు. అధికారుల సమక్షంలో స్వాధీనం చేసుకొని సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.



పెద్దపల్లిరూరల్: మున్సిపల్ ఆఫీసు జెండావిష్కరణలో ఎమ్మెల్యే విజయరమణారావు



పెద్దపల్లిరూరల్: జిల్లా కోర్టు ఆవరణలో..



కోల్‌సిటీ: జెండాకు గౌరవ వందనం చేస్తున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్, కమిషనర్ అరుణశ్రీ



పెద్దపల్లిరూరల్: జెండా ఆవిష్కరిస్తున్న ఏసీపీ కృష్ణ



గోదావరిఖని: వేడుకల్లో కోరుకంటి చందర్



పెద్దపల్లిరూరల్: జెండా ఆవిష్కరిస్తున్న గుజ్జుల రామకృష్ణారెడ్డి, కర్రె సంజీవరెడ్డి



సుల్తానాబాద్ పోలీస్‌స్టేషన్‌లో..

మురిసిన మువ్వన్నెల జెండా

పెద్దపల్లి జిల్లావ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో, పాఠశాలల్లో, పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అమరవీరులను స్మరించుకున్నారు.



రామగిరి: జేఎన్టీయూ కళాశాలలో..



రామగిరి: ఉత్తమ ఉద్యోగులను సన్మానిస్తున్న జీఎంలు సుధాకర్ రావు, నాగేశ్వరరావు



రామగుండం: పెద్దంపేటలో పతాకావిష్కరణ



జ్యోతినగర్: జెండా ఆవిష్కరణలో ఐఎన్టీయూసీ జాతీయ సీనియర్ కార్యదర్శి బాబర్ సలీంపాషా



ఓదెల జూనియర్ కోర్టులో..



మంథని: జెండా ఆవిష్కరణలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు



ఫెర్టిలైజర్‌సిటీ: జాతీయ జెండాకు వందనం చేస్తున్న సోమారపు లావణ్య

రామగుండం ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మాజీ కార్పొరేటర్, ఐఎన్టీయూసీ ఆర్జీ–2 ఏరియా వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. యూత్ కాంగ్రెస్ నాయకుడు హరిహర నాయక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మారెల్లి రాజిరెడ్డి ఆధ్వర్యంలో అల్లూరులో మొక్కలు నాటారు.

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండంలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మేడిపల్లి సెంటర్‌లో ఎన్టీపీసీ పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఆసిఫ్ పాషా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు నితీశ్ ఠాకూర్, అల్లుడు అనోత్తం రెడ్డి కేక్ కట్ చేసి, అన్నదానం చేశారు. నర్రాశాలపల్లెలో ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా డీసీసీ అధికార ప్రతినిధి వెంగల బాపు కేక్ కట్ చేశారు.



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

రామగుండం: పట్టణంలోని తబితా ఆశ్రమంలో ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఈదునూరి హరిప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. చిన్నారులకు అన్నదానం చేశారు. పట్టణంలోని అంబేడ్కర్ ప్రధాన కూడలిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సోదరుడు అయోధ్యసింగ్ ఠాకూర్ కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ ప్రతినిధులు ఓదెల రాజమౌళి పాల్గొన్నారు.

స్వశక్తి మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నగరపాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 257 స్వయం సహాయక సంఘాలకు రూ.13కోట్ల 8లక్షల 23వేల బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి పరపతి సహకార సమాఖ్య లిమిటెడ్ తరఫున రామగుండం, ధనశ్రీ పట్టణ సమాఖ్యలలో భాగమైన అర్హులైన స్వశక్తి మహిళా సంఘ సభ్యులకు రుణబీమాకు సంబంధించి రూ.3.29లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. 100రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. మాజీ మేయర్లు బంగి అనిల్‌కుమార్, జాలి రాజమణి, మాజీ కార్పొరేటర్లు మహంకాళిస్వామి, కొలిపాక సుజాత, ముస్తాఫా, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, సూపరింటెండెంట్ ఇంజనీర్ శివానంద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, ఏసీపీ శ్రీహరి, అకౌంట్స్ ఆఫీసర్ రాజు, ఆర్‌ఓ ఆంజనేయులు, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, మెప్మా టీఎంసీ మౌనిక పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

గోల్డ్ చైన్ లాక్కెళ్లిన వ్యక్తిపై కేసు నమోదు

పెద్దపల్లిరూరల్: చిరువ్యాపారిని బెదిరించి బంగారు గొలుసు లాక్కున్న పెద్దపల్లికి చెందిన ఠాకూర్ రాంసింగ్‌పై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కె.నరేశ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లికి చెందిన గాండ్ల రాజేశం శాంతినగర్‌లో కూరగాయల షాపు పెట్టుకుని ప్రారంభించుకునే సమయంలో ఠాకూర్ రాంసింగ్ అనే వ్యక్తి వచ్చి తన అనుమతి లేకుండా షాప్ ఎలా ఓపెన్ చేస్తావంటూ బెదిరింపులకు గురి చేశాడు. దీంతోపాటు అతని మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కుని వెళ్లాడు. తనను అకారణంగా తిట్టి దాడి చేయడంతో పాటు తులం బంగారం గొలుసు లాక్కుని వెళ్లాడని బాధితుడు గాండ్ల రాజేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

కార్మికుల హక్కుల సాధనకు పోరాటం

జూలపల్లి: పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకు రాజీలేని పోరాటం చేస్తామని సీఐటీయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల 4వ మహాసభలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామన్నారు.

మండల కమిటీ ఎన్నిక..

అధ్యక్షుడిగా వేల్పుల భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా రెడిమల్ల నాగేశ్వర్, కోశాధికారిగా సంకెన్ల చంద్రమౌళి, ఉపాధ్యక్షులుగా వైద్య సంపత్, ఎండీ అప్సర్, సహాయ కార్యదర్శిగా మల్లారపు రాజయ్య, లక్కాకుల రాజేశం, సభ్యులు స్వామి, మహంకాళి రాజయ్య, బడుగు అంజయ్య, నర్సింగం, కొంకటి సురేందర్, శంకర్, లక్ష్మన్, మల్లేశం, సూర్యానందం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి జ్యోతి ఉన్నారు.

'ఖని' ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు



ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసా పత్రాలు అందుకున్న వారిని అభినందిస్తున్న కమిషనర్

కోల్‌సిటీ: గోదావరిఖనిలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న వారికి ఉత్తమ ఉద్యోగులుగా గుర్తింపు లభించింది. జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో నగరపాలక సంస్థకు చెందిన ఉత్తమ ఉద్యోగులుగా డీఈ శాంతిస్వరూప్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఓ.శంకర్‌రావు, సీనియర్ అకౌంటెంట్ ఎస్.రవితేజ, జూనియర్ అసిస్టెంట్ స్టీవెన్ రాజ్, వార్డు ఆఫీసర్ జీదుల శ్యామ్‌కుమార్, సిస్టమ్ అసిస్టెంట్ వి.శ్రవణ్‌కుమార్, డ్రెయిన్ క్లీనర్ బొంకూరి నగేశ్, స్వచ్ఛ ఆటోడ్రైవర్ ఇరుగురాల నర్సయ్య, రిక్షా వర్కర్ కోట సారమ్మ, ఔట్ సోర్సింగ్ ఉద్యోగి పి.కోటయ్యతోపాటు మెప్మా టీఎంసీ జి.మౌనిక, డీఈఓ ఎం.జ్యోతి, రిసోర్స్ పర్సన్ మెహర్జీ ప్రశంసాపత్రాలు అందుకున్నారు. బల్దియా ఉద్యోగులను కమిషనర్ అరుణశ్రీ అభినందించారు. జీజీహెచ్ ఆస్పత్రిలోని అనస్తీషియా ప్రొఫెసర్ భానులక్ష్మి, గైనిక్ ప్రొఫెసర్, హెచ్‌ఓడీ శ్రీలత, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఆర్‌ఎంఓ రాజు ఉత్తమ వైద్యాధికారులుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. వీరిని సిమ్స్ ప్రిన్సిపాల్ హిమబిందు సింగ్, మెడికల్ సూపరింటెండెంట్ దయాల్‌సింగ్ అభినందించారు.

మహాలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ఓదెల: మండలంలోని పొత్కపల్లి మహాలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా భవానీమాత, శాకాంబరిదేవి మాతలకు తాడూరి శ్రీదేవి ఆధ్వర్యంలో మహిళలు అలంకరణ చేసి పూజలు చేశారు.

ప్రతిభకు పురస్కారం



పురస్కారం అందుకుంటున్న అదనపు కలెక్టర్ అరుణశ్రీ

పెద్దపల్లిరూరల్: విధి నిర్వహణలో ప్రతిభ చూపిన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులకు రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఒబెదుల్లా కొత్వాల్ సాహెబ్ పురస్కారాలు అందజేసి ప్రశంసించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ అరుణశ్రీ, వేణు, పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు చింతకుంట విజయరమణారావు, మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్, పలువురు ప్రముఖులు హాజరయ్యారు.



శ్రీనివాస్‌రావు, ట్రాఫిక్ ఏఎస్సై, రామగుండం | కరుణాకర్, డీసీపీ, పెద్దపల్లి | ప్రతాప్, ఏసీపీ, రామగుండం | సహదేవ్‌సింగ్, ఎస్సై, ట్రాఫిక్ విభాగం | బి.గంగయ్య, ఆర్డీవో, పెద్దపల్లి

ఎం.శ్రీకాంత్, డీఎం, సివిల్ సప్లయ్ | అన్న ప్రసన్న కుమారి, డీఎంహెచ్‌వో | ఎ.పూర్ణచందర్, ఈఈ, మిషన్ భగీరథ | ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, డీఎం, మార్కెటింగ్ | మణిదీప్తి, డీసీవో, ఎంజేపీ స్కూల్స్

డి.శ్రీనివాస్, ఏవో, కలెక్టరేట్ | జి.సంధ్యారాణి, ఎస్సై, రామగుండం | డి.రమేశ్, ఎస్సై, మంథని | బి.వెంకటస్వామి, ఎస్సై, అంతర్గాం | జె.లక్ష్మణ్‌రావు, ఎస్సై, పెద్దపల్లి

డి.రమేశ్, ఎస్సై, పొత్కపల్లి | ఆర్.స్వామి, ఎస్సై, బసంత్‌నగర్ | సనత్‌కుమార్, ఎస్సై, జూలపల్లి | ఎస్.వెంకటేశ్, ఎస్సై, కాల్వశ్రీరాంపూర్ | బి.శరణ్య, ఉమెన్స్ ఎస్సై, సీసీఆర్టీ, రామగుండం

డి.కొమురయ్య, ఏఎస్సై, సుల్తానాబాద్ | ఎ.శ్రీనివాసచారి, ఏఎస్సై, పెద్దపల్లి | జి.విమల, కానిస్టేబుల్, పెద్దపల్లి | కాంతారావు, ఏడీఏ, టెక్నికల్ | శ్రీధర్, డీసీహెచ్‌ఎస్, ప్రభుత్వ ఆస్పత్రి

డాక్టర్ రామకృష్ణ, బస్తీ దవాఖాన, మెడికల్ ఆఫీసర్ | డాక్టర్ అరుణ, మెడికల్ ఆఫీసర్, ఆయుష్ | రాంరెడ్డి, అసిస్టెంట్ కమిషనర్, ఎగ్జామ్స్ | రహమతుల్లా, ఫారెస్ట్ స్ట్రయికింగ్ ఫోర్స్ ఆఫీసర్ | భూపతి, సీఎల్‌టీసీ, హౌసింగ్

వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపాల్, ఐటీఐ, పెద్దపల్లి | వెంకటేశ్, మున్సిపల్ కమిషనర్, పెద్దపల్లి | మౌనిక, టీఎంసీ, మెప్మా | కిరణ్, డీఏవో, మెప్మా | వేణుగోపాల్, ఇన్‌చార్జి డీపీవో, పెద్దపల్లి

హసీబ్‌ఫయిసల్, బ్లాక్ కో ఆర్డినేటర్, ఐసీడీఎస్ | కుమార్, కో ఆర్డినేటర్, సీడీపీవో | స్వరూప, సూపర్‌వైజర్, ఐసీడీఎస్ | రజిత, బీఆర్బీ, లీగల్ సెల్ | స్వర్ణలత, ఎఫ్ఆర్‌వో, సంక్షేమ శాఖ

అజయ్‌కుమార్, ఆర్ఎఫ్‌సీఎల్ హెచ్ఆర్ | కౌసల్య, 'టాస్క్' కో ఆర్డినేటర్ | సుధాకర్‌రావు, సింగరేణి జీఎం, ఆర్జీ–3 | తిరుపతిరావు, సీనియర్ అసిస్టెంట్, ఐసీడీఎస్ | ప్రేమలత, పంచాయతీ కార్యదర్శి, ఎగ్లాస్‌పూర్

స్వాతంత్ర్య సమరయోధునికి సన్మానం



సన్మానిస్తున్న తహసీల్దార్, ప్రజాప్రతినిధులు

కాల్వశ్రీరాంపూర్: 'ఎందరో మహనీయుల స్వాతంత్ర్య పోరాట ఫలితమే నేటి స్వాతంత్ర్య ఫలాలను మనం అనుభవిస్తున్నాం' అని తహసీల్దార్ పుల్లూరి జగదీశ్వర్‌రావు, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, మాజీ జెడ్పీటీసీలు లంక సదయ్య, వంగళ తిరుపతిరెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల కేంద్రానికి చెందిన స్వాతంత్ర్య సమర యోధుడు ఎరబాటి రాజేశ్వర్‌రావును శుక్రవారం సన్మానించారు. డిటి శంకర్, మాజీ సర్పంచ్ మాదాసు సతీశ్, మాజీ ఎంపీటీసీ బంగారు రమేశ్, మాజీ వైస్ ఎంపీపీ శిరీష, నాయకులు సబ్బని రాజమల్లు, వెంకటరెడ్డి, రవి, రాంచంద్రారెడ్డి, శ్రీను, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.